Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, సెప్టెంబరు 5, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గన్నవరం: ఎయిరిండియా విమానానికి తప్పిన ప్రమాదం




కృష్ణా: గన్నవరం విమానాశ్రయంలో పైలెట్ అప్రమత్తతతో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. విమానం టేకాఫ్ సమయంలో ఇంజిన్‌లోకి పక్షి దూసుకెళ్లింది. దీంతో విమానాన్ని వెంటనే పైలెట్ ఆప్రాన్(పార్కింగ్ ఏరియా లాంటిది)పైకి తరలించి నిలిపివేశారు. గురువారం ఉదయం 8.25గం. ప్రాంతంలో గన్నవరం నుంచి బెంగళూరుకు ఎయిరిండియా విమానం వెళ్లాల్సి ఉంది. అయితే విమానం టేకాఫ్ సమయంలో పక్షి ఇంజిన్‌లోకి దూరడాన్ని పైలెట్ గమనించి వెంటే నిలిపివేశారు. ఘటన సమయంలో విమానంలో 90 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.



## భారత్- సింగపూర్ మధ్య
# సుదృఢ బంధం

### సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరింపజేసుకోవాలని నిర్ణయం

### ప్రధాని నరేంద్ర మోదీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ

### పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ: సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరింపజేసుకోవాలని భారత్, సింగపూర్ నిర్ణయించుకున్నాయి. ఇందుకోసం ఒక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించాయి. ప్రస్తుతం ప్రపంచ భౌగోళిక రాజకీయాలు అస్తవ్యస్తంగా మారిన తరుణంలో ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుదేశాలు తీర్మానించాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాలు, ప్రస్తుత పరిణామాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. భారత్-సింగపూర్ మధ్య దౌత్యానికి మించిన గొప్ప అనుబంధం ఉన్నట్లు ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్‌తోపాటు ఇతర డిజిటల్ టెక్నాలజీల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలి**

మానవాళికి పెనుముప్పుగా మారిన ఉగ్రవాదంపై సింగపూర్‌తో కలిసి పోరాడుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. లారెన్స్ వాంగ్‌తో భేటీ అనంతరం

(మిగతా 2వ పేజీలో)

## 2027 డిసెంబర్ 9న
# ఎస్ఎల్‌బీసీ అంకితం

### సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన .. ఆలోగా శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం పూర్తి చేయాలి


### సొరంగం పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావొద్దు

### ఇది నల్లగొండకే కాదు.. యావత్ తెలంగాణకు కీలకమని వెల్లడి.. మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష



హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం (ఎస్ఎల్‌బీసీ) పనులు ఒక్కరోజు కూడా ఆగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని స్పష్టంచేశారు. ఆ గడువులోగా పనులు పూర్తి చేసేందుకు ప్రతీ మూడు నెలల ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను గ్రీన్ చానెల్ ద్వారా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం తన నివాసంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ టన్నెల్ పూర్తవడం ఫ్లోరోసిస్ బాధిత జిల్లా అయిన నల్లగొండకు మాత్రమే కాకుండా తెలంగాణకు కీలకమని రేవంత్ చెప్పారు. గ్రావిటీ ద్వారా నీటిని ఇవ్వడానికి వీలున్న ఈ టన్నెల్ పనులు చాలా కాలంగా పెండింగ్‌లో పడటం వల్ల ఇబ్బందులు వచ్చాయన్నారు. ప్రణాళిక ప్రకారం అత్యంత నైపుణ్యంతో సొరంగం తవ్వకాల పనులు చేపట్టాలని సూచించారు. గతంలో జరిగిన తప్పులు, లోటుపాట్లు పునరావృతం కాకుండా పకడ్బందీగా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనుభవం ఉన్న ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఎస్ఎల్‌బీసీ ఏళ్లకేళ్లుగా తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న కలల ప్రాజెక్ట్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో దేశ విదేశాల్లో చేపట్టే

(మిగతా 2వ పేజీలో)



## ప్రసూతి సెలవులు ‘ఇద్దరి’కే పరిమితమా?

వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



## రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించింది

::: పద్మా దేవేందర్‌రెడ్డి



## యుద్ధం ఆగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత తప్పదు!

పలు దేశాలపై టారిఫ్‌లు అమల్లో లేకపోతే అమెరికా ఆర్థికవినాశనం తప్పదు

యూఎస్ సుప్రీంకోర్టునే పరోక్షంగా బెదిరించిన అమెరికా ప్రభుత్వం

ప్రతిష్ఠంబన వీడేలా కేసును త్వరగా తేల్చాలని డిమాండ్



## యూఏఈ పెట్టుబడులకు
# తెలంగాణే బెస్ట్

‘గ్లోబల్ డిజిటల్’ లక్ష్యంలో పాలుపంచుకోండి

‘ఏఐ’ ఆర్ అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేయండి

డీప్-టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి

యూఏఈని ఆహ్వానించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## వరద సాయం 16,732 కోట్లివ్వండి

తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్ల నష్టం

గతేడాది రూ.11,713 కోట్ల నష్టానికీ సాయం అందలేదు

గత, ప్రస్తుత సాయం కింద 16,732 కోట్లు అందించండి

కేంద్రమంత్రి అమిత్ షాకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల విజ్ఞప్తి



న్యూఢిల్లీ: తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను

(మిగతా 2వ పేజీలో)




## ‘మన గ్రోమో ర్’ సెంటర్‌పై
# రైతులు రాళ్లతో దాడి

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సూర్య థియేటర్ దగ్గర ఉన్న యూరియా విక్రయ కేంద్రం ‘మన గ్రోమో ర్’ సెంటర్‌పై రైతులు రాళ్లతో దాడి చేశారు. వివరాల్లోకి వెళ్తే క్యూలో ఉన్న వారికి మధ్యాహ్నం తర్వాత యూరియా బస్తాలు ఇస్తామని సిబ్బంది ఇవ్వక పో వడం, అదేవిధంగా మధ్యాహ్నం యూరియా బస్తాలు ఇస్తా మని చెప్పి పం పి ణీ చేయకపోవడంతో ఆధార్ కార్డులతో ఒకటే టోకెన్ ఇస్తూ తెలియకుండా ఇ తరులకు యూరియా బస్తాలు ఇస్తూ పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్య క్తం చేస్తూ రైతులు మన గ్రోమోర్ సెంటర్ ఎదుట కర్రలతో మంట పెట్టి ని రసన తెలిపారు. అనంతరం మన గ్రోమోర్ బోర్డును చించివేసి, తాళాలు ప గులగొట్టి

(మిగతా 2వ పేజీలో)

# యుద్ధం ఆగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత తప్పదు!

**పలు దేశాలపై టారిఫ్‌లు అమల్లో లేకపోతే అమెరికా ఆర్థికవినాశనం తప్పదు**

**యూఎస్ సుప్రీంకోర్టునే పరోక్షంగా బెదిరించిన అమెరికా ప్రభుత్వం**

**ప్రతిష్ఠంబన వీడేలా కేసును త్వరగా తేల్చాలని డిమాండ్**



వాషింగ్టన్: టారిఫ్‌ల బూచి చూపి పలు దేశాలను భయపెడుతున్న ట్రంప్ సర్కార్ చివరకు యూఎస్ సుప్రీంకోర్టును సైతం టారిఫ్‌లు తగ్గిస్తే అమెరికా వాణిజ్యలోటు సంక్షోభంలో కూరుకుపోతుందని భయపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టింది. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనే జరగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత మోగాల్సిందేనని ట్రంప్ ప్రభుత్వం గురువారం అమెరికా సుప్రీంకోర్టులో వితండవాదానికి దిగింది. భారత్‌సహా ఇతర దేశాలపై అధిక టారిఫ్‌ల భారం మోపకపోతే ఆర్థికలోటు సుడిగుండంలో అమెరికా చిక్కుకోక తప్పదని ట్రంప్ సర్కార్ అనవసరంగా ఆందోళన వ్యక్తంచేసింది. అప్పీళ్ల కోర్టులో తమకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రావడంతో ఇతర దేశాలతో టారిఫ్‌ల చర్చల్లో ప్రతిష్ఠంబన నెలకొందని, అందుకే కేసును వీలైనంత త్వరగా తేల్చాలని యూఎస్ సుప్రీంకోర్టులో గురువారం డిమాండ్‌చేసింది. ఈ మేరకే ఏకంగా 251 పేజీల అఫిడవిట్‌ను కోర్టుకు ట్రంప్ సర్కార్ సమర్పించింది. "ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణకు దిగడంతో ప్రత్యక్షంగా అమెరికాలో జాతీయ అత్యయిక పరిస్థితి ఏర్పడింది. దీనిని పరిష్కరించేందుకే భారత్‌పై టారిఫ్‌ల మోత మోగించాల్సి వచ్చింది. ఇందుకోసం అధ్యక్షుడు తన '1977 అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం'ను ప్రయోగించారు. అధిక టారిఫ్‌లతో భారత్‌పై ఆర్థికపరంగా ఒత్తిడి తెస్తేనే భారత్ మరో గత్యంతరంలేక చివరకు రష్యా యుద్ధవిరామం చేసేలా ఒప్పించగల్గుతుంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు, అమెరికా ఆర్థికవ్యవస్థ పటిష్టతకు భారత్‌పై 50 శాతం టారిఫ్ అవశ్యం"అని ట్రంప్ ప్రభుత్వం వాదించింది. "టారిఫ్‌ల విధింపును కోర్టులు అడ్డుకుంటే, అన్ని దేశాలపై టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారం అధ్యక్షుడికి లేదని మీరు తేలిస్తే వాణిజ్యలోటు కష్టాల నుంచి అమెరికా బయటపడటం చాలా కష్టమవుతుంది. చివరకు అమెరికా ఆర్థికవినాశనం సంభవిస్తుంది"అంటూ తమకు వ్యతిరేక తీర్పు రావొద్దనే ధోరణిలో ఏకంగా యూఎస్ సుప్రీంకోర్టునే భయపెట్టేలా ట్రంప్ సర్కార్ దుస్సాహసానికి ఒడిగట్టింది.

**ఆరు కీలక దేశాలు దారికొచ్చాయి**

"టారిఫ్‌ల కొరడా ఝుళిపించడంతో ప్రపంచంలోనే ఆరు ప్రధాన ఆర్థికవ్యవస్థలు(దేశాలు) మా దారికొచ్చాయి. అమెరికాతో 27 సభ్యదేశాలున్న ఐరోపా సమాఖ్యసైతం టారిఫ్‌ల ఒప్పందంచేసుకుంది. ఈ ఒప్పందం అమెరికాకు భారీగా మేలు చేకూర్చేదే. దీంతోపాటు 2 ట్రిలియన్ డాలర్ల కొనుగోళ్లు, అమెరికా ఆర్థిక వ్యవస్థలోకి భారీ పెట్టుబడులు సాధ్యంకానున్నాయి. ఆయా దేశాలపై మేం విధించే టారిఫ్‌లు అనేవి అమెరికా మరింతగా 1.2 ట్రిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యలోటు అగాధంలో పడకుండా కాపాడే రక్షారేకులు. టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి ఉండదన్న 'అప్పీల్స్ ఫర్ ది ఫెడరల్ సర్క్యూట్ కోర్టు'అభిప్రాయాన్ని పట్టించుకోకండి. ఇతర దేశాలపై అధిక టారిఫ్‌లు మోపితేనే అమెరికా సంపన్న దేశంగా కొనసాగుతుంది. లేదంటే పేదదేశంగా పతనమవుతుంది. ట్రంప్ అధికారంలోకి రాకముందు అమెరికా ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉండిపోయింది. ఇప్పుడు అధిక టారిఫ్‌లతో బిలియన్ల కొద్దీ డబ్బు వచ్చిపడుతోంది. ఇప్పుడు అమెరికా మళ్లీ బలపడుతోంది. ఆర్థికంగా పటిష్టమవుతూ విశ్వవ్యాప్తంగా గౌరవమర్యాదలను పొందుతోంది"అని ట్రంప్ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ డి. జాన్ సాయెర్ వాదించారు. నవంబర్‌లోపు కేసులో వాదోపవాదనలను ముగించి తీర్పు చెప్పాలని కోర్టును సాయెర్ కోరారు.



## ప్రసూతి సెలవులు 'ఇద్దరి'కే పరిమితమా?

**వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్: రాష్ట్రంలో మహిళలకు ప్రసూతి సెలవులు ఇద్దరు బిడ్డలకే పరిమితమా.. వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని తమ ముందు ఉంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా వేసింది. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుపై ఉన్న పరిమితిని సవాలుచేస్తూ రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ రాజీవ్‌గాంధీ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.శ్వేత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2010, మే 4 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 152ను సవాల్ చేశారు. ఈ జీవో ప్రకారం 180 రోజుల చొప్పున ప్రసూతి సెలవులకు అనుమతి ఉంటుందని.. అయితే ఇద్దరు పిల్లలకే పరిమితమని పేర్కొన్నారు. పరిమితిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున జీపీ ఎస్.సుమన్ విచారణకు హాజరై.. ప్రభుత్వం నుంచి సూచనలు పొందేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణ వాయిదా వేసింది.

## రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించింది::: పద్మా దేవేందర్‌రెడ్డి



హైదరాబాద్: కాళేశ్వరంపై శాసనసభలో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించిందని, హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కవిత రౌండ్ టేబుల్ భేటీ పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో కవిత ఉన్నారని మండిపడ్డారు. కెసిఆర్ కుమార్తెగా కవిత గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని, కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారని పద్మా దేవేందర్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

## భారత్- సింగపూర్ మధ్య సుదృఢ బంధం

ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు దేశాలు ఉగ్రవాదం వల్ల ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడడం మానవత్వాన్ని విశ్వసించే అన్ని దేశాల బాధ్యత అని స్పష్టంచేశారు. భారత్-సింగపూర్ సంబంధాలకు కలిసి పంచుకుంటున్న విలువలు, ప్రయోజనాలే ప్రాతిపదిక అని పేర్కొన్నారు. శాంతి, సౌభాగ్యాలే రెండుదేశాల ఉమ్మడి లక్ష్యమని వివరించారు. ప్రస్తుత ప్రపంచ పరిణామాల నేపథ్యంలో భారత్-సింగపూర్ భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఎన్నో రెట్లు పెరిగిందని లారెన్స్ వాంగ్ స్పష్టంచేశారు. మోదీ, వాంగ్ భేటీ నేపథ్యంలో ఇరుదేశాల నడుమ పలు అవగాహనా ఒప్పందాలపై(ఎంఓయూ) సంతకాలు జరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ), మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ మధ్య డిజిటల్ అస్సెట్ ఇన్నోవేషన్ ఒప్పందం కుదిరింది. అలాగే గ్రీన్ షిప్పింగ్ ఒప్పందంలో భాగంగా రెండు దేశాలు కలిసికట్టుగా గ్రీన్ అండ్ డిజిటల్ షిప్పింగ్ కారిడార్(జీడీఎస్సీ)ను ఏర్పాటు చేయబోతున్నాయి.

**జేఎన్‌పోర్ట్ పీఎస్ఏ టెర్మినల్ రెండో దశ ప్రారంభం**

భారత, సింగపూర్ ప్రధానమంత్రులు మోదీ, లారెన్స్ వాంగ్ గురువారం ముంబైలో జేఎన్‌పోర్ట్ పీఎస్ఏ టెర్మినల్ రెండో దశను వర్చువల్‌గా ప్రారంభించారు. దీనివల్ల ఈ టెర్మినల్ కంటైనర్ హ్యాండ్లింగ్ సామర్థ్యం 4.8 మిలియన్ టీఈయూలకు పెరగనుంది.

## 2027 డిసెంబర్ 9న ఎస్ఎల్‌బీసీ అంకితం

టన్నెల్ ప్రాజెక్టులకు ఆదర్శంగా ఉండేలా దీని నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇదొక కేస్ స్టడీగా ఉండాలని ఆకాంక్షించారు. అటవీ శాఖ, ఇంధన శాఖ, ఇరిగేషన్ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ పునరుద్ధరణ పనులకు అవసరమైన అన్ని అనుమతులు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ నెల 15లోగా కేబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు.ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం తీసుకురావాలని నిర్ణయించారు. సొరంగం పనులను వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు సంస్థ జేపీ అసోసియేట్స్ అన్ని పరికరాలను సిద్ధం చేసుకోవాలని.. కాంట్రాక్టు సంస్థ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఒప్పుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు. అవసరమైన యంత్ర పరికరాలతోపాటు సరిపడేంత మంది నిపుణులు, కార్మికులను రంగంలోకి దింపాలని సూచించారు. స్పెషల్ సెక్రటరీ, ఇండియన్ ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా మాట్లాడుతూ.. మొత్తం 44 కి.మీ. సొరంగమార్గానికిగాను ఇప్పటికే 35 కి.మీ. సొరంగం తవ్వడం పూర్తయిందని మిగిలిన సొరంగ మార్గం తవ్వడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్లు వివరించారు. ప్రతి నెలా 178 మీటర్ల సొరంగం తవ్వడం లక్ష్యంగా పెట్టుకుని జనవరి 2028 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన హెలీ-బోర్న్ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో సొరంగం తవ్వకాల సమయంలో ముందుగానే ప్రమాదాలను పసిగట్టే వీలుంటుందని తెలిపారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్మీ రిటైర్డ్ ఇంజనీర్ ఇన్‌చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హర్ పాల్ సింగ్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్ ప్రకాశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూఏఈ పెట్టుబడులకు తెలంగాణే బెస్ట్

హైదరాబాద్: తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్ హబ్'గా మార్చా లని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించిందని, ఈ లక్ష్య సాధనలో భాగస్వామి కావాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. యూఏఈ పర్యటనలో భాగంగా ఆ దేశ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ఏఐ, డిజిటల్ ఎకానమీ అండ్ రిమోట్ వర్క్ అప్లికేషన్స్ ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలా మాతో గురువారం శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్ తదితర ప్రాజెక్టుల గురించి శ్రీధర్ బాబు వివరించారు. భారత్‌లోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్'వల్ల ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ప్రభుత్వ పాలన తదితర రంగాల్లో కలుగుతున్న ప్రయోజనాల గురించి తెలిపారు. హైదరాబాద్‌లో ఏఐ ఆర్ అండ్ డీ సెంటర్‌ను ప్రారంభించాలని కోరారు. యూఏఈ డిజిటల్ ఆర్థిక సంస్థలకు భార త్‌లో ప్రవేశ కేంద్రంగా హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని తెలిపారు.జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలమని, ఇక్కడ యూఏ ఐ కంపెనీలు నానో- జీసీసీలు, డిజిటల్ హబ్స్ ప్రారంభించేలా చొరవ చూపాలని విన్నవించారు. డీప్-టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ సావరిన్ ఫండ్స్, వెంచర్ క్యాపిటల్ సంస్థలకు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్‌బాబు తెలిపారు. 'ఏఐ, స్టార్టప్ సమ్మిట్'ను యూఏఈతో కలిసి నిర్వహించేందుకు తెలంగాణ ఆసక్తిగా ఉందని, ఇందుకు సహకరించాలని కోరారు. గేమింగ్‌లో'తెలంగాణ-యూఏఈ ఫ్యూచర్ స్కిల్స్ అకాడమీ'ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు.

**తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధం: అల్ ఒలామా**

తెలంగాణను 'గ్లోబల్ డిజిటల్, ఇన్నోవేషన్'హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యూఏఈ మంత్రి ఒమర్ బిన్ సుల్తాన్ అల్ ఒలామా ప్రశంసించారు. ఏఐ, డిజిటల్ ఎకానమీ, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ,



గేమింగ్ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 100 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో యూఏఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఏఐ ఆధారిత 'స్టార్ గేట్'ప్రాజెక్టు గురించి మంత్రి శ్రీధర్‌బాబుకు వివరించారు. ఈ ప్రాజెక్టులో తెలంగాణ కీలక భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు. త్వరలో యూఏఐలో నిర్వహించనున్న 'ఫిన్ టెక్ స్టార్టప్స్'సమ్మిట్‌లో తెలంగాణ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తామని చెప్పారు.

## వరద సాయం 16,732 కోట్లివ్వండి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. వర్షాలతో భారీగా పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని.. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ విధ్వంసం జరిగిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు నిధులివ్వండి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో ఆమె కార్యాలయంలో గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రాం అని వివరించారు. 105 అత్యాధునిక రెసిడెన్షియల్ క్యాంపస్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామని చెప్పారు.

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వండి**

రూరల్ రోడ్ కనెక్టివిటీ ప్రోగ్రాం కింద ఖమ్మంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో గురువారం పెమ్మసానితో తుమ్మల భేటీ అయ్యారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో గిరిజనులు అధికంగా నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజింగ్ నెట్‌వర్క్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తుమ్మల మీడియాకు వెల్లడించారు.

## 'మన గ్రోమోర్' సెంటర్‌పై రైతులు రాళ్లతో దాడి

యూరియా బస్తాలను ఎత్తుకెళ్లారు. యూరియా పంపిణీ చే యాలం టూ పెద్ద పెట్టున నినాదాలతో బైఠాయించారు. సమాచారం అం దు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు యూరియా బస్తా లను మన గ్రోమోర్‌పై రాళ్లు విసిరి దాడి చేసిన వారిని అదుపులో తీసుకొని కేసు కూడా నమోదు చేశారు. ఒక పక్క యూరియా కోసం రైతులు రాత్రి అనకా పగలనకా లైన్‌లో వేచి ఉండి ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వచ్చిన యూరియా అక్రమంగా ఇస్తున్నారనే రైతలు ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని ఒక్కొక్క బస్తా ఇస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులంతా వాపోయారు. వెంటనే రైతుకు కావాల్సినంత యూరియా ఇవ్వాలని రైతుల డిమాండ్ చేశారు.

## 'నన్ను చంపేస్తారేమో'.. ఎమ్మెల్యే వీడియో కలకలం



హర్యానా: యాంటీ గ్యాంగ్‌స్టర్ టాస్క్‌ఫోర్స్ (ఏజీటీఎఫ్)తనని ఎన్‌కౌంటర్ చేస్తోందని ప్రాణ భయంతో పోలీసుల నుంచి తప్పించుకు తిరగానంటూ ఓ పార్టీ ఎమ్మెల్యే రహస్య ప్రాంతం నుంచి వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో తనని అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులపై దాడులకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని తెలిపారు.ఇంతకీ పోలీసుల్ని తప్పించుకున్న ఎమ్మెల్యే ఎవరు?. పోలీసులు తనని ఎన్‌కౌంటర్ చేస్తారేమోనని ఎందుకు భయపడ్డాడు. పంజాబ్‌లోని అధికార ఆప్‌కు చెందిన హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అయితే హర్‌ప్రీత్‌పై జిరాక్‌పూర్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. భార్య నుంచి విడాకులు, 2011లో తనని వివాహం చేసుకోవడం, తర్వాత ప్రైవేట్ వీడియోలు తీసి బెదిరించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు హర్యానాలోని కర్నాల్ జిల్లా దబ్రి గ్రామంలోని నివాసంలో ఉన్న హర్మీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకునేందుకు పటియాలా పోలీసు బృందం అక్కడికి చేరుకుంది. పోలీసుల రాకపై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే హర్‌ప్రీత్ అజ్ఞాతంలోకి వెళ్లారు. వెళ్లే సమయంలో హరీప్రత్ గ్రామస్థులు, అతని అనుచరులు పోలీసులపైకి దాడికి పాల్పడ్డారనే ఆరోపణలొచ్చాయి. ఈ క్రమంలో అజ్ఞాతం నుంచి ఎమ్మెల్యే హర్‌ప్రీత్.. ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో పోలీసులు నన్ను ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్లాన్ చేశారనే సమాచారం అందింది. నన్ను ఒక్కడిని ఎన్‌కౌంటర్ చేసేందుకు ఎనిమిదిమంది ఎస్పీలు, ఎనిమిదిమంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్‌హెచ్‌ఓలు,ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు బిక్రమ్ బ్రార్‌లు పట్టుకునేందుకు వచ్చారు. పోలీసులంటే నాకు అపారమైన గౌరవం ఉంది. నేను వాళ్లమీద ఎటువంటి దాడులకు పాల్పడలేదని ఆ వీడియోలో చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై పాటియాలా రేంజ్ డీఐజీ కుల్దీప్ చాహల్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే హర్‌ప్రీత్‌సింగ్ కోసం ఆయన స్వగ్రామానికి వెళ్లాం. మేం వస్తున్నామనే సమాచారంతో ఆయన అక్కడి నుంచి తప్పించుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హర్‌ప్రీత్ సింగ్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు.పాటియాలా క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఇన్‌ఛార్జ్ ప్రదీప్ బాజ్వా ఆప్ ఎమ్మెల్యే అరెస్టును ధృవీకరించారు. ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులపై గ్రామస్తులు దాడులకు పాల్పడ్డారు. రాళ్లు రువ్వారు. ప్రతిఘటించేందుకు గాల్లోకి కాల్పులు జరిపినట్లు తెలిపారు.

## మూసా పేటలో మండపంలో బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రామారం శ్రీశైలం గౌడ్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 4(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఐలయ్య యాదవ్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం లో రామారం శ్రీశైలం గౌడ్ పాల్గొని గణపతి కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం. అనీల్ యాదవ్, రామారం సాయిగౌడ్, కర్క దాకయ్య, అనంతరావు గౌడ్ పాల్గొన్నారు.



## ధర్మ పోరాటం తమది - బిజెపి నేతలు.

హైద్రాబాద్, సెప్టెంబర్04(వాయిస్ టుడే): తాము ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో బస్టాండ్ దగ్గర బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ స్వామి వారి విద్యుత్ స్తంభాలకు లైటింగ్ బోర్డ్ లు అక్రమంగా అమర్చి స్వామివారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని. దీనిపై బీజేపీ మూడు నెలలుగా గట్టిగా పోరాటం చేస్తూ వచ్చిందన్నారు. ఈ విషయమై ఈఓకి ,ఎండోమెంట్ కమిషనర్ కు ,ప్రిన్సిపల్ సెక్రెటరీ ,ఎండోమెంట్ మంత్రివర్యులుకి ,సీఎం పేషీ లో కూడా ఫిర్యాదు చేయడంతో పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు . తమ ధర్మ పోరాట ఫలితంగా స్పందించిన అధికారులు గత రాత్రి ఆ లైటింగ్ బోర్డులను తొలగించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఆలయ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర పార్టీలు సైతం తమ పోరాటాలను శంకించడం ఏమాత్రం సరికాదని అధికారుల చర్యతో స్పష్టమైందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం ,జిల్లా కౌన్సిలర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,సురేష్ ,సీనియర్ నాయకులు లింకలపల్లి శ్రీను ,రంగ సత్యం ,అశోక్ , బుచ్చిబాబు ,నల్ల వాసుదేవ రెడ్డి, శ్రీశైలం ,కార్తీక్ ,విజయ్ ,వంశీ ,అనిల్ ,చందు ,బాలు ,సంద ప్రవీణ్ ,కర్రే శ్యామ్ ,శ్రీనాథ్ ,మల్లేష్ పాల్గొన్నారు.



## ఉప్పల్,హబ్సిగూడ ,రామంతాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినా గణనాధుని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.రామాంతపూర్ మెయిన్ రోడ్డు డి మార్ట్ వద్ద లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం లో టీవీకాలనీ వెల్ఫర్ అసోసియేషన్ రామంతాపూర్ ఉప్పల్ మహంకాళి యూత్ అసోసియేషన్,వినాయక యూత్ అసోసియేషన్ గోకులే నగర్ హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ డివిజన్ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,రామంతాపూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తదితరుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-

## టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా గంగిరెడ్డి అది రెడ్డి నియామకం



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(వాయిస్ టుడే): పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, షకీల్ ఉద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సోము, విజయ్, హరీష్ పాల్గొన్నారు.



## శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8రోజు నవరాత్రి ఉత్సవాలు

నాచారం సెప్టెంబర్4(వాయిస్ టుడే)::ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్య నగర్ లో గణేష్ టెంపుల్ వద్ద 8వ రోజు గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదంలో ఆదిత్య సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్య నగర్ పంచ కమిటీ కోశాధికారి నాచారం బి స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ సభ్యులు నరహరి , జగదీష్, ఫ్రాన్సిస్, అంజి , ఉపేందర్, హరికృష్ణ,రమేష్, దేవేందర్, రఘు, చందు, పాల్గొన్నారు.

## బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్‌లో వినాయక అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్4(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లోని లయన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వద్ద లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు..

అనంతరం విగ్నేశ్వరుడికి నవరాత్రులు భక్తి, శ్రద్దాలతో పూజలు అందించి స్వామివారి ఆశీస్సులు పొందినరాని కొనియాడారు.. గణనాథుడి శోభయాత్ర కార్యక్రమంలో యువతి,యువకులు,భక్తులు,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సన్నీ, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల విష్ణు, ప్రవీణ్, కేశవ్, ఎర్రోళ్ల శివ, హరీష్, నాని, నాగేష్, గౌతం ప్రసాద్, వీరేశ్, కావలి సాయికిరణ్, దయానంద్ పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు

కుత్బుల్లపూర్ సెప్టెంబర్ 4( వాయిస్ టుడే): కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ఎమ్మెల్సీ, ఏమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గణనాధులను దర్శించుకున్న నేతలు

నాచారం సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): వినాయక ఉత్సవాల్లో భాగంగా తార్నాక, లాలాపేట ప్రాంతాల్లో కొలువైన గణనాధుల వద్ద గురువారం జరిగిన ప్రత్యేక పూజలు, హెూమాల్లో బిజేపి నాయకులు, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క గణేషారావు, మేకల సారంగపాణి, జిల్లా కార్యదర్శి వీరన్న తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

## ఈ టి నరసింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తార్నాక డివిజన్ కార్యదర్శి సయ్యద్ గౌస్

నాచారం, సెప్టెంబర్04 (వాయిస్ టుడే): సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ టి నరసింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తార్నాక డివిజన్ కార్యదర్శి సయ్యద్ గౌస్ తెలిపారు. ఈ మేరకు గురువారం నరసింహను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి అలుపెరుగనీ పోరాటాలు చేయాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తార్నాక సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.






## గణేష్ ఉత్సవాల సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర కాలనీ (వెస్ట్), దత్తాత్రేయ నగర్, శ్రీరామ్ నగర్ లోటస్ శ్రీనివాసం అపార్ట్‌మెంట్ పైప్‌లైన్ రోడ్, కుత్బుల్లాపూర్ గ్రామం కుర్మ బస్తీ, కుత్బుల్లాపూర్ గ్రామం ఓల్డ్ పోస్టాఫీస్ లేన్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గణనాధుడిని దర్శించుకున్నాను.



## గణేష్ మండపాల వద్ద విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడేప్రతినిధి):- వినాయక చవితి ఉత్సవాల సందర్భంగారామంతాపూర్ ,హబ్సిగూడ డివిజన్,హబ్సిగూడ డివిజన్ శ్రీనివాస్ పురం కంది శ్రవణ్ అద్వర్యం లో ,పిఎస్ కాలనీ జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్,ఇందిరానగర్ కాంగ్రెస్ నాయకుడు బుల్లెట్ అశోక్ ఆధ్వర్యంలో,రామంతాపూర్ సత్యనారాయ స్వామి ఆలయాల్లో ఇందిరానగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వినోద్ ఆధ్వర్యంలో వాసవి నగర్ చందు ఆధ్వర్యంలో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్, శ్రీనివాస్ పురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,రామ్ రెడ్డి నగర్ లో సిద్ధి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలనుఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బేగంబజార్ డివిజన్‌లో గణపతికి పూజలు నిర్వహించిన ఆర్ వి మహేందర్ కుమార్

హైదరాబాద్, సెప్టెంబర్ 4(వాయిస్ టుడే): హైదరాబాద్ నగరం గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్ లో గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్ గణపతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శంకర్ లాల్ యాదవ్, విష్ణు వర్ధన్, రఘు, శశి, అనుప్రజ్, సన్నీ, పరమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎర్ర యాకన్న, అధ్యక్షులు, ప్రెస్ క్లబ్.**

**రిపోర్టర్ యోహాన్ గుండె పోటుతో హఠాన్మరణం**

**దుఃఖంలో పత్రికా విలేకరులు....**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 4(వాయిస్ టుడే) 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్ పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మరియు సభ్యులు చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి : సెప్టెంబర్ 4(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి బీజేపి కార్యాలయం వద్ద కూకట్ పల్లి వినాయక భక్త బృందం కమిటీ సభ్యులు చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు,అధ్యక్షులు రంగారావు, కోశాధికారి అర్చనపల్లి సూర్యరావు,కన్వీనర్ చౌదరి సూర్య రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ పాపారావు, అనంత నాగరాజు, పద్మయ్య, సెక్రెటరీ శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా, మంజునాథ్, కృష్ణప్రియ,చక్రవర్తి,నర్సింగ్ రావు ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని విశేష పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పి.గోపి తధితరులు పాల్గొన్నారు.



## గురువులకు ఘనంగా సన్మానం చేసిన వర్కింగ్ ప్రొఫెషనల్ విద్యార్థులు

కూకట్పల్లి, సెప్టెంబర్ 4(వాయిస్ టుడే) హైదరాబాద్ నగరంలోని ప్రతిష్టాత్మకమైన జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఘనంగా టీచర్స్ డే ను నిర్వహించారు. జేఎన్టీయూ లో బీటెక్ చదువుతున్న వర్కింగ్ ప్రొఫెషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థులందరూ మెకానికల్ విభాగంలోని సెమినార్ హాల్లో తమకు బోధిస్తున్న మెకానికల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ నాగ శారద, రాంజీ, డాక్టర్ వసంత్ కుమార్, స్రవంతి, అజయ్, శంకర్ గౌడ్, భ్రమర, కిషన్, కిషోర్,రవి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వెంకటరామయ్య, శీను దేవారపు, సి హెచ్ వి రామారావు, కిరణ్ శిష్లా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బెస్ట్ టీచర్‌గా సుధారాణి

**వివరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా డీఈవో**



కూకట్ పల్లి: సెప్టెంబర్4(వాయిస్ టుడే) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

# గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు, అష్టైశ్వర్యాలు కలుగుతాయి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 4(వాయిస్ టుడే) వినాయక నవరాత్రుల ఉత్సవాల పురస్కరించుకుని మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీ నగర్ యూత్ అసోసియేషన్ అశోక్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు ఎస్పీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన సంస్కృతిలో ముఖ్యమైన మొదటి పండుగ పిల్లలు, యువత, పెద్దలు అందరు ఎంతో సంతోషంతో ఆనందంగా జరుపుకునే వినాయక చవితి అని అన్నారు. ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలను తొలిగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, తూము సంతోష్, ప్రకాష్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, సంతోష్, చోట మొయిజ్, బాలయ్య, శ్రీధర చారి, అఖిల్, ఆనంద్, హేమంత్, రాజు, పూర్ణ చందర్, దేశాల్ మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ వేలంపాటలో లడ్డును కైవాసం చేసుకున్న జోగిపేట కుటుంబ సభ్యులు



కూకట్ పల్లీ , సెప్టెంబర్ 04 (వాయిస్ టుడే ) కూకట్ పల్లీ సర్కిల్ శంషిగూడ ఇంద్ర నగర్ కాలనీలో గురువారం శ్రీ వర సిద్ధి వినాయక వివేకానంద యూత్ ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్ల విశేష పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాటలో మూడు లక్షల యాభై వేల రూపాయలకు( 350000) జోగుపేట సత్యనారాయణ, జోగుపేట రాము జోగుపేట జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు లడ్డును పాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో ఇంద్ర నగర్ కాలనీ లో బ్యాండ్ మేళా ల తో ఊరేగింపు కొనసాగించారు ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, వివేకానంద యూత్ సభ్యులు, మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు

**హాజరైన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి దంపతులు**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): వినాయక చవితిని పురస్కరించుకొని రుస్తాపురం తుర్కపల్లి లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొంత గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథునికి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి జయలక్ష్మి దంపతులు హాజరై వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో జరిగే మల్లన్న జాతర బొడ్రాయి పండుగ గణపతి పండుగల తో పాటు ఇతర పండుగలకు హాజరవుతూ అన్ని విధాలుగా సహకరిస్తున్న గణేష్ చారి, జ్యోతిలక్ష్మి దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాకాల రమేష్, మారగోని మహేష్, ఓంకార్, జగన్నాథం, జిన్నానందం, బాల నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ హేమ నగర్లో నవరాత్రుల సందర్భంగా అన్నదానం

**హాజరైన మాజీ కార్పొరేటర్ సుగుణ బాలయ్య...**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 ( వాయిస్ టుడే ప్రతినిధి): బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ న్యూ హేమ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాగణపతి నవరాత్రుల పురస్కరించుకొని ఉత్సవ కమిటీ, కాలనీ వాసుల ఆధ్వర్యంలో స్వామివారికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సుగుణ బాలయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా గోవర్ధన్ రెడ్డి, నాయకులు కృపా సాగర్ ముదిరాజ్, కొత్త చక్రపాణి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సమత యాదవ్, సీనియర్ పాత్రికేయులు బండారి విశ్వం గౌడ్, గుండ్ల కుమారస్వామి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు మల్లేష్ ముదిరాజ్, ఎల్ ఐసి చంద్రమౌళి, డాక్టర్ రాజు,కే శ్రీధర్ రెడ్డి, రాజు, శివ, రవి, హరీష్ తదితరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలు మల్లాపూర్ లో వైభవంగా జరుగుతున్నాయి. ఓల్డ్ మల్లాపూర్ యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 42వ సంవత్సర వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక స్థానాన్ని మున్నూరు కాపులకు కేటా ఇంచాలి

**- కాపు మున్నూరు కాపు ప్రతినిధుల డి మాండ్**

**కాంగ్రెస్ మాజీ మేయిర్ బొంతు రామ్మోహన్‌కి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలి**

**- రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్**



హైదరాబాద్ –సెప్టెంబర్ 4: జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో భాగంగా అస్థా నాన్ని అన్ని రాజకీయ పార్టీ లు మున్నూరు కాపులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డి మాండ్ చేసారు.గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాపు మున్నూరు కాపు ముఖ్య నాయకుల సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణా లో జనాభా దమాషా ప్రకారం అధికంగా ఉన్న మున్నూరు కాపు లకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ఎన్నిక స్థానాన్ని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.మున్నూరు కాపు మహాసభ సంఘం నాయకులు మంగళరాపు లక్ష్మణ్ మాట్లాడుతు యువకుడు ఉద్యమకారుడు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారికి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాపు మున్నూరు కాపు సంఘం నాయకులు అధికం గా పాల్గొన్న ఈ సమావేశం లో జూబ్లీహిల్స్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ బొంతు రామ్మోహన్ గారికి కేటాయించాలని తీర్మానం ఆమెదించింది. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, లండన్ డిప్యూటీ మేయర్ అరేటి ఉదయ్, కాసారం రమేష్, నియోజకవర్గం లో ని సంఘ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# దేశ సంక్షేమమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ లక్ష్యం

-ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ తగ్గింపు

-ప్రధాని మోదీ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న దేశ ప్రజలు

-భారీగా తగ్గనున్న ధరలు

-బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

-వరంగల్ చౌరస్తాలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04 : దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని, ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జిఎస్టి ధరలను భారీగా తగ్గించడం హర్షనీయమని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. దేశంలోని ప్రజల ఆరోగ్య భద్రత, మధ్యతరగతి కుటుంబాలకు అన్ని విధాలా లబ్ది చేర్చేల ప్రధ్యానత మోదీ, ఆర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్ జీఎస్టీ వారీగా తగ్గించడాన్నే స్వాగతిస్తూ గురువారం కేంద్రానికి కృతజ్ఞతగా వరంగల్లో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా, ఫ్లోటర్ పాలసీలు, సీనియర్ సిటిజన్ పాలసీల ప్రీమియంపై జీఎస్టీని పూర్తిగా రద్దఅయినట్టు పేర్కొన్నారు. వ్యాపారులకు జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిటర్నుల ఫైలింగ్, రీఫండ్ ప్రక్రియలను సులభతరం కావడమే కాక, మానవ శ్రమ అవసరమయ్యే పరిశ్రమలను ప్రోత్సహించేలా చర్యలు కేంద్రం తీసుకోవడం ఆనందంగా ఉందని గంట రవికుమార్ పేర్కొన్నారు. ఓవైపు అమెరికా కుట్రపూరితంగా భారతదేశ పై సుంకాల భారం మోపుతున్న నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం జీఎస్టీ ని గణనీయంగా తగ్గించడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

ప్రధాని మోదీ తన దౌర్యంతో ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని ప్రతిభను చాటుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురలీకృష్ణ, గోగికార్ అనిల్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకుల రఘునారెడ్డి, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్, బిజెపి నాయకులు అంకాల జనార్ధన్, అల్లి అజయ్, జెట్లింగ్ శివప్రసాద్, కందుకూరి శ్రీనివాస్, కందగట్ల మల్లికార్జున్, పనికేలా శ్రీనివాస్,నలివేల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు పబ్బ ఉమాదేవి, కూరతోట రాజేశ్వరి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుండాల మండలంలో వినాయకుడు మండపాల వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- గుండాల మండలంలో వినాయకుడు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం మాసాన్ పల్లి గ్రామంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు చెరువు నిండటంతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీరే సారే, పసుపు కుంకుమలు, సమర్పించి కొబ్బరికాయలు కొట్టి , ప్రత్యేకంగా పూజలు చేశారు, అనంతరం వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గుండాల మండల కేంద్రంలో సుద్దాల అనంతారం గ్రామాల్లో పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వినాయక చవితి సందర్భంగా కూచిపూడి బృందం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లి నవరాత్రుల సందర్భంగా వినాయక చవితి నవరాత్రుల్లో గ్రూప్ సభ్యులు కూచిపూడి నృత్యాలు గణపయ్య పాటలతో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలు వహించి కూచిపూడి నృత్యం అలరించి అందరినీ ఆకట్టుకుంది.



## క్లాసిక్ యూత్ అసోసియేషన్ యాదగిరిగుట్ట

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం లోని క్లాసిక్ యూత్ అసోసియేషన్ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపం వద్ద అమ్మవారి కుంకుమార్చన ప్రత్యేక పూజలు మహిళలు అధిక సంఖ్యలో నిర్వహించడం జరిగింది. పంచామృతాలతో పసుపు కుంకుమ పూలు పండ్లు కొబ్బరికాయలు రకరకాల నైవేద్యాలు. స్వామివారికి నివేదించారు. అందరూ మహిళలు ఎరుపు రంగు చీరలు కట్టి భక్తి శ్రద్ధలతో పూజ అందుకున్నారు. గ్రూప్ సభ్యులు మహిళలు. రంగ రంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు.



## ఎస్ ఆర్ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డ్సులో జి సతీష్ మూర్తికి గురుబ్రహ్మ అవార్డు ప్రధానం

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04 : ఎస్ ఆర్ ఫౌండేషన్ గత 25 సంవత్సరాల నుండి విద్యా రంగంలో క్రీడలలో మరియు కళా రంగంలో అన్ని రంగాలలో చేస్తున్నటువంటి కృషికి,అలాగే ప్రతిసంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న కరీమాబాద్ కివి పబ్లిక్ ఎంపిక చేయగా స్కూల్ ప్రిన్సిపల్ అయిన దాసి సతీష్ మూర్తి కి గురు బ్రహ్మ అవార్డు రిటైర్డ్ ఐఏఎస్ ఎస్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ మహేష్ మరియు కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి ప్రధాన అధ్యాపకులు పాల్గొన్నారు.




## కుమార్‌కు అమెరికాలో కమ్యూనిటీ సర్వీసెస్ పురస్కారం

నిజామాబాద్ జిల్లా పెంటకలాన్ గ్రామానికి చెందిన డాక్టర్ రాజలింగోళ్ల శృంగాద్రి కుమార్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ (జీఎంఏ) కమ్యూనిటీ సర్వీసెస్ అవార్డును అందజేసింది.అసోసియేషన్ ఆధ్వర్యాన ఇటీవల అమెరికా రాజధాని వాషింగ్టన్ సమీపాన ఉన్న లీస్ బర్గ్ వద్ద మున్నూరుకాపుల మహాసభ ఘనంగా జరిగింది.ఈ మహాసభ సందర్భంగా మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమార్ కు కరోనా కాలంలో పేదలకు చేసిన విశేష సేవలకు గాను మహాసభ వేదికపై పలువురు ప్రముఖులు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి, శాలువాతో సత్కరించి అభినందించారు.



## శివనగర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04 : అండర్ రైల్వే గేట్ శివనగర్ లో గురువారం పలు గణపతి మండపల వద్ద నిర్వహకులు అన్న దాన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. గణపతి నగర్ ఆలయం,సూర్యోదయ పరపతి సంఘం ,బేల రమేష్ ఇంటి వద్ద,భాగ్య ఇంటి వద్ద మరియు సంఘీ సాయి ఇంటి వద్ద గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ లు అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమల లో కమిటీ ల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్ మరియు పగడాల సతీష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి ఐక్యతతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అందరూ శాంతి సౌభ్రాతృత్వ%శీ% గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘీ ఏలెందర్,రేణుకుంట్ల శివ,బత్తుల నవీన్,రవిచందర్,అక్షిత్ పటేల్,అబ్బోజు తిరుపతి మరియు ఆయా యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు శివాజీ నగర్‌లో సామూహిక కుంకుమార్చన



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04 : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని రంగసాయిపేట శివాజీ నగర్ (కటికవాడ)లో గురువారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. వేద బ్రాహ్మణులు ప్రదీప్ శర్మ మంత్రోచ్చారణతో మహిళలు గణపతి మండపం ముందు గౌరమ్మ లక్ష్మీదేవి లను భక్తిశ్రద్ధలతో కొలిచారు అనంతరం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను తెలుపుతూ బాలగంగాధర తిలక్ చత్రపతి శివాజీ చిత్రపటా లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండపం ముందు శివలింగాన్ని ప్రతిష్టించి అభిషేకించారు. ఈ వేడుకల్లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు రావుల నవీన్, ప్రవీణ్, నరేష్ సురేష్,మహేష్,హరీష్, మధు,విరాట్, శివ గణేష్, శివ సాయి కార్తికేయ , కృతిక్, రుద్రాన్స్ హార్దిక్, సంయుక్త ,రాహుల్ అజయ్ గోగికర్ నాగరాజు, సాయిచంద్, నాగరాజు, విజయ్, బిక్షపతి, భరత్, మండల చిరంజీవి, రమేష్, అభిరామ్, విలాసాగరం చరణ్ , ఆవునూరి రాజు, సంప్రీత్ , రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్)బాధ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటిపరీక్షలు

తొర్రూరు, సెప్టెంబర్ 4 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల విద్యార్థులకు వరంగల్ శరత్ ఐ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో 200 కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చూపు విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న హాస్పిటల్ యాజమాన్యం అందించే మెడికల్ కార్డు తీసుకొని వరంగల్ లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివల్టి కోఆర్డినేటర్ లైన్ డాక్టర్ వేలూరు శారద, డిస్టిక్ మైక్రో క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, ట్రెజరర్ లైన్ వేముల మంజుల, లైన్ ఉమా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ విజయ రత్నమాల, శరత్ హాస్పిటల్ కోఆర్డినేటర్ హంశాల్, కౌన్సిలర్ జీవన్, టెక్నీషియన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## హైందవధర్మ పరిరక్షణకు యువత కృషిచేయాలి

తొర్రూరు, సెప్టెంబర్ 4 వాయిస్ టుడే : హైందవ ధర్మ పరిరక్షణ కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాసవి క్లబ్ తొర్రూరు శాఖ అధ్యక్షుడు , సీఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత చిదిరాల నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో గరుడ టీం ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు పులిహోర ప్రసాద వితరణ కోసం అవసరమైన బియ్యాన్ని ఆయన నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవీన్ కుమార్ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో యువతరం సనాతన ధర్మం, హిందూ ధర్మ పర్యవేక్షణ కోసం కోసం ఇలాంటి భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తూ కృషి చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. గణపతి ఉత్సవాల నిర్వాణ కోసం ప్రతి సంవత్సరం తాను నిర్వాహకులకు సహకరిస్తున్నానని, రానున్నరోజుల్లో కూడా సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమాలకు తన వంతు చేయూత అందిస్తానని నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ తో పాటు జోన్ చైర్మన్ సాయి , ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు , కోశాధికారి గోపారపు నిరంజన్, ఉపాధ్యక్షులు మహంకాళి వెంకన్న , ఉల్లి సందీప్, గరుడ యూత్ టీమ్ నిర్వాహకులు గణపతి విగ్రహ దాత యనమల శ్రీనివాస్, గడల శ్రీనివాస్, తుమ్మనపల్లి ఏకాంతం, తుమ్మనపల్లి అజయ్, ఆకుతోట యాకన్న, కిరణ్, అభి ,అజయ్ మహేష్ ,సోను, ఆనంద్ , కళ్యాణ్, వంశీ బబ్లు , విక్రమ్, అనిల్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ళు అవుతున్న బీసీలు వెనకబడే ఉన్నారు



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు, సెప్టెంబర్ 4 వాయిస్ టుడే : పేద విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మాజీ సర్పంచ్ నాన్న, పెదనాన్న పౌండేషన్ చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ లు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అమర్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో నాన్న, పెదనాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,పాఠశాల హెచ్ఎం కీర్తిన,కాంగ్రెస్ నాయకులు కల్లూరి కుషాల్,బిజ్జాల అనిల్,జింజిరాల మనోహర్, మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్, ఉపాధ్యాయురాలు త్రివేణి,అంగన్వాడీ టీచర్ కమలాదేవి,తండా వాసులు జాటోతు నరేష్ నాయక్, జాటోత్ బిచ్చ నాయక్ ,జాటోత్ బుజ్జి, జాటోత్ సుందర్ నాయక్ ,జాటోత్ మంగ్య పాల్గొన్నారు.



## గురువులను గౌరవించడం సమాజ బాధ్యత

తొర్రూరు, సెప్టెంబర్ 4 వాయిస్ టుడే : విద్యార్థులు వృద్ధిలోకి రావడానికి కారణమైన గురువులను గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రమేష్ అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురువారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను విద్యార్థులు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమైనదని

భావిభారత పౌరులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులపైనే ఉందన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు మచ్చ సాగర్, భూక్య శ్రీను,ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ పున్నం మధురిమ, కళాశాల ఉపాధ్యాయురాలు బందు సంధ్య, విజయ,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్యపేటలో గణనాధుడిని దర్శించుకున్న బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ / నర్సంపేట (వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04: చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ దర్శించుకున్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్ గ్రామస్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ ఐక్యతతో జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. గణనాధుని ముందు మహిళలు కోలాటాల నృత్యాలు వేస్తున్న క్రమంలో అక్కడ ఉన్న చిన్న పిల్లలు కూడా డ్యాన్సులు వేయడం చూసి నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ను జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా నాయకులు మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, యూత్ మండల ఉపాధ్యక్షులు ఎగితి రాము, బీసీ నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, మీరాల కుమారస్వామి లు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో బీసీ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఎంత కష్టం

### – పట్టించుకోని యం జి యం డాక్టర్లు సిబ్బంది



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 04 : పేరుకు పెద్దసుపత్రి అయినా యం జి యం లో పేదలకు వైద్యం అందడం లేదనే విమర్శలు వస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా, నాగారం గ్రామానికి చెందిన వృద్ధురాలు కొండా మదనమ్మ వారం రోజుల క్రితం కింద పడటంతో తొంటి ఎముక విరిగింది అక్కడ స్థానిక డాక్టర్ ను సంప్రదించి ప్రథమ చికిత్స చేయించుకుంది. అయితే తొంటి నొప్పి తగ్గకపోవటంతో డాక్టర్లు వరంగల్ యం జి యం కు వెళ్ళాసిందిగా సూచించగా గురువారం యం జి యం కు వచ్చింది. యం జి యం సిబ్బంది ఆ వృద్ధురాలిని పట్టించుకొకుండా బయటికి పంపించటంతో అచేతనంగా అస్పటల్ ముందు స్ట్రెచర్ లో కూర్చుండి పోయి చికిత్స కోసం తల్లాడిల్లుతుంది.

---

## 70 ఏళ్ళు అవుతున్న బీసీలు వెనకబడే ఉన్నారు

**బీసీ పిల్లల విద్యా, ఉపాధి కోసం ఎంత వరకు అయినా పోరాటం చేస్తాం**

**కూడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్**

**ఆర్గనైజేషన్ ఫర్ ఓబీసీ (OBC) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**




హనుమకొండ, వాయిస్ టుడే: దేశానికి స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు అవుతున్న ఇంకా బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వెనకబడే ఉన్నారని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ రెడ్డి కాలనీలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుందర్ కుమార్ రాజ్ యాదవ్ హాజరై మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా బీసీ పిల్లల విద్యా, ఉపాధి కోసం ఎంత వరకు అయినా పోరాటం చేస్తామని చెప్పారు. చదువు ప్రతిభ ఉన్న బీసీ విద్యార్థినిలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. బీసీ హాస్టల్ చదువుకుంటున్న బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికీ తీసుకొని వస్తే నా వంతుగా సమస్యలను పరిష్కారం చేస్తానని సుందర్ రాజ్ యాదవ్ హామీ ఇచ్చారు. ఒక చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సందేశం ఇచ్చారు. నిరుపేద బీసీల కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థునిలకు ఈ యొక్క వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నటువంటి బాలికలకు కార్పొరేట్ స్థాయి డాక్టర్ లతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని బీసీ హాస్టళ్లలో మెగా హెల్త్ నిర్వహిస్తానని సుందర్ రాజ్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్నటువంటి మొత్తం 171మంది విద్యార్థినిలకు ఉచితంగా థైరాయిడ్, దంత, ఫీట్స్ జనరల్ పరీక్షలు చేసి వారికి సరిపడా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి. విజయలక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు %వీ. చీ%మూర్తి, వేణు మాధవ్, డాక్టర్ రాము, %ఖ%.నర్సయ్య పాల్గొన్నారు. ఓబిసి ఆర్గనైజేషన్ నేతృత్వంలో జరిగిన మెడికల్ క్యాంపులో మేఘన హాస్పిటల్ చెందిన డాక్టర్ మేఘన, దంత వైద్య నిపుణులు డాక్టర్ అఖిల్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మదన్మోహన్ రావు, దంత వైద్య నిపుణులు డాక్టర్ కమల ప్రపుల్ల, డాక్టర్ రవళి (గైనిక్), డాక్టర్ ఆశాజ్యోతి (ఆర్థోపెడిక్), డాక్టర్ మోహన్ కృష్ణ (ఫిజీషియన్), డాక్టర్ లక్ష్మీప్రసాద్ (న్యూరో సర్జన్), డాక్టర్ రాము వోడితల (ఫిజియోథెరపీ), ఆదిత్య హాస్పిటల్ కు చెందిన డాక్టర్ భార్గవి, డాక్టర్ గీతాంజలి (యూరాలజిస్ట్), డాక్టర్ల బృందం విద్యార్థులకు వైద్య సేవలు అందించింది. మెడికల్ క్యాంపులో అవసరమైన మెడిసిన్స్ ఓబిసి ఆర్గనైజేషన్ విద్యార్థులకు అందించారు.

---




## సమాజ సేవకులు భీమ గాని యాదగిరి గౌడ్‌కు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ & రీసెర్చ్ స్ఫూర్తి గౌరవ డాక్టర్ రేట్ ప్రధానం

హన్మకొండ/ వాయిస్ టుడే సెప్టెంబర్ 04 : సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవం లో వరంగల్ జిల్లా గీసుగొండ మండల%శీ% ఎల్కుర్తి గ్రామానికి చెందిన భీమ గాని లక్ష్మి సమ్మయ్య దంపతుల రెండవ సంతానం అయిన భీమగాని యాదగిరి గౌడ్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు సమాజసేవలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు మరియు వృద్ధుల అనాథ శ్రేయల లో అనేకసార్లు భోజన కార్యక్రమాలు చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు ఎండాకాలంలో కూలర్స్ వారికి అందజేసేవారు.

తన పుట్టినరోజు పురస్కరించుకొని రైల్వే స్టేషన్లో బస్టాండ్లలో అనేకమార్లు పేదలకు ఇంట్లోనే వంట చేసి ప్యాకెట్ చేసుకొని పంచేవాడు ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తనతో అయ్యే ఏ సహాయం ఏదైనా అందించేవాడు భూపాలపల్లి జిల్లాలో తన కోడలు కుమారుడు డాక్టర్లు కావడం వలన భూపాల్ పల్లి జిల్లా మండల కేంద్రాల్లో అనేకసార్లు స్పందన చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలోమెడికల్ క్యాంపులు నిర్వహించి పేదవారికి ఉచిత పరీక్షలు మరియు మెడిసిన్స్ అందించడం జరిగింది. ప్రస్తుతం వారి కూతురు న్యాయవాది గా ఉండి పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నారు. అయన చేసిన సేవల కు గాను గుర్తించిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందించి సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో అయన ను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా భీమ గాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క అవార్డుతో నాకు ఎంతో బాధ్యత పెరిగిందన్నారు ఇకముందు రెట్టింపు ఉత్సవంతో మునుముందు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేదలకు తన వంతుగా అయినంత సహాయం చేస్తాననీ అయన అన్నారు. అయన కు ఈ అవార్డు రావడం పట్ల బంధువులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.

## మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు




కాజీపేట, వాయిస్ టుడే: మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో ప్రీ-టీచర్స్ డే వేడుకను ఎంతో ఉత్సాహంగా మరియు ఆనందంగా నిర్వహించారు. టీచర్స్ డే సందర్భంగా నర్సరీ, LPP మరియు UPP తరగతుల చిన్నారులు పాటలు, నృత్యాలు మరియు ప్రదర్శనల ద్వారా తమ గురువుల పట్ల ప్రేమ, గౌరవం మరియు కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ విన్సెంట్ రెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ లూర్ధు రాజా అధ్వర్యంలో వారి ప్రోత్సాహం మరియు సహకారంతో వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ విన్సెంట్ రెడ్డి మాట్లాడుతూ మాంట్‌ఫోర్ట్ స్కూల్ CBSE ఎల్లప్పుడూ సమగ్ర విద్యను అందించే సంప్రదాయాన్ని పాటిస్తుందని, ఇక్కడ ఉపాధ్యాయులు కేవలం జ్ఞానం పంచడం మాత్రమే కాకుండా ప్రతి విద్యార్థిలో విలువలు, క్రమశిక్షణ నేర్చుకునే అలవాటును నాటుతున్నారని తెలిపారు. ఈ వేడుక గురువులు మరియు విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించి, పసిపిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత వాఖ్యలు సబబు కాదు



**కేసీఆర్‌తో పాటు హరీశ్ రావుకు అండగా ఉంటాం**

**పార్టీని విచ్ఛిన్నం చేయాలని చూస్తే మాత్రం చూస్తూ ఊరుకోం**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: మాజీ మంత్రి హరీశ్ రావుపై జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలు సబబుకాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ తో పాటు హరీశ్ రావుకు అండగా ఉంటామని తెలిపారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న హరీశ్ రావు పై కవిత చేసిన ఆరోపణలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నాడు ఉద్యమంలో, పాలనలో, నేడు ప్రతిపక్షంలోనూ హరీశ్ రావు అనునిత్యం కేసీఆర్ కు వెన్నంటి ఉంటున్నారని వివరించారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం హరీశ్ రావు ఎంతో కృషిచేశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ముందుండి పోరాటం చేసిన హరీశ్ రావు పై కవిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్టు ధర్మారెడ్డి తెలిపారు. కన్న తండ్రిని.. కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహంచేయాలని చూస్తే సహించేదిలేదన్నారు. ఆనాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరు ఒక సోదరి లాగానే భావించామని తెలిపారు. ఇప్పటికైనా కవిత పునరాలోచించుకోవాలని ధర్మారెడ్డి సూచించారు.

---

## లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

**9న లంబాడీల శాంతిర్యాలీని జయప్రదంచేయాలి**

తొర్రూరు, సెప్టెంబర్ 4 వాయిస్ టుడే : లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసి) రాష్ట్ర కన్వీనర్లు భూక్య జై సింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, వివన్ నాయక్ పోరిక లు కోరారు. సుప్రీం కోర్టులో లంబాడీలపై కొయ,గోండు నాయకులు వేసిన కేసుకు నిరసనగా ఈనెల 9న హన్మకొండలో ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పదివేల మంది లంబాడీలు కలిసి శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా,సుగాలి కులాలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు కుట్ర చేస్తున్నారని,రాష్ట్ర విభజన తర్వాత లంబాడి, సుగాలి, బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కనీస అవగాహన లేని నాయకులు సోయం బాబురావు, తెల్లం వెంకటరావు అని విమర్శించారు.లంబాడీల వల్ల హక్కులు కోల్పోతున్నామని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఏజెన్సీ ఏరియాలో వంద శాతం ఏజెన్సీలకే ఉద్యోగాలు కల్పించే జీవో 3 సుప్రీంకోర్టు కొట్టి వేస్తే ఎన్నడూ కూడా ఈ ఆదివాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేదని,ఆ జీవో పునర్దించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టులను ఆశ్రమించింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కొంతమంది స్వార్థపరులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో లంబాడి బంజారాలు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ కో కన్వీనర్ బానోత్ వెంకన్న నాయక్,నాయకులు ధరావత్ కిషన్ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, మాలోత్ కాలు నాయక్, ధరావత్ భీమా నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, ధరావత్ నెహ్రు నాయక్, డివో శంకర్, భానోత్ రెడ్యా నాయక్, జాటోత్ స్వామి నాయక్,ధరావత్ బాలు నాయక్, భోజు నాయక్, ఎం.బాబురావు,జాటోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతిగా, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు సురవరం

**ఆయన ఆశయాలను,లక్ష్యాలను కొనసాగించాలి.**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు**

**సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ**




కరీంనగర్, సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): పేద ప్రజల పక్షపాతిగా,ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన గొప్ప కమ్యూనిస్టు యోధుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. సంస్మరణ సభకు హాజరైన పలువురు నేతలు సురవరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి ఆయన మృతికి సంతాప సూచికగా మౌనం పాటించారు.సంస్మరణ సభకు ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబం స్వతహాగా ఉన్నత,భూ స్వామ్య కుటుంబమని, ఆయన పెద్దనాన్న సురవరం ప్రతాప రెడ్డి నైజాం కాలంలో తెలుగు సాహిత్యంతో గోల్కొండ పత్రికను స్థాపించారని,ఆయన వారసత్వాన్ని సుధాకర్ రెడ్డి కొనసాగించారని తెలిపారు. వందల ఎకరాల భూములను పేదవర్గాలకు దారాదత్తం చేసిన త్యాగాల కుటుంబమని కొనియాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ నాయకునిగా ప్రస్థానం ప్రారంభించిన సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి,యువజన సంఘాలకు రాష్ట్ర,జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిని వదులుకొని పార్టీ నాయకత్వంలో వచ్చారని,కమ్యూనిస్టులకు సైద్ధాంతిక అవగాహన కల్పించడంలో సుధాకర్ రెడ్డి విశేష కృషి చేశారన్నారు.

పార్టీ రాష్ట్రకార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా అనేక పర్యాయాలు పనిచేసే నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించే నాయకునిగా ఎదిగారని, విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా జరిగిన ఉద్యమంలో బాష్పవాయువు, లాఠీచార్జిలు, ఫైరింగ్ కు కూడా ఆయన బెదరకుండా ముందుండి నిలిచారని గుర్తు చేశారు.రాష్ట్రంలో తీవ్రమైన కరువు విలయతాండవం చేస్తున్న క్రమంలో జిల్లాలో అంబలి కేంద్రాల ఏర్పాటుకు ఆజ్యం పోశారని, జిల్లా వ్యాప్తంగా 62 అంబలి కేంద్రాల నిర్వహణకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ ప్రోత్సహించారని అన్నారు,మెట్ట ప్రాంతాలకు సాగునీరందించడానికి జరిగిన వరద కాలువ పోరాటాలతో పాటు అనేక పోరాటాల్లో ముందున్నారని,కమ్యూనిస్టు పార్టీ అంటేనే పేదల పక్షపాతి అని ఆయన రుజువు చేశారని తెలిపారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి రాష్ట్రాన్ని సాధించడం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ఫాసిస్ట్, మతోన్మాద బిజెపి మూలంగా దేశం ప్రమాదంలో పడుతుందని, 2017లో పుదుచ్చేరి లో జరిగిన సిపిఐ జాతీయ మహాసభలో ఆనాడే సుధాకర్ రెడ్డి తీర్మానం ప్రవేశ పెట్టారన్నారు. 2జి స్పెక్ట్రమ్,77వేల కోట్ల నల్లధనాన్ని స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న విషయాన్ని సురవరం పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తడం వల్లనే వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు.

సిపిఐ పార్టీని బలోపేతం చేయడం కోసం నాయకత్వం కంకణ బద్ధులవ్వడమే సురవరం సుధాకర్ రెడ్డి కి నిజమైన నివాళి అని,ఆయన ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సురవరం సుధాకర్ రెడ్డిని సిపిఐ జిల్లా సమితి సంస్మరించుకోవడం గొప్ప బాధ్యతగా అభినందించారు.రాజకీయాలలో సంపద కోసం కాదు, సమాజ హితం కోసం అని బావించి ప్రజల పక్షాన సీపీఐ ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు సురవరం సుధాకర్ రెడ్డి నిర్మించాడని,ఆలాంటి మహానుభావుడు మృతి చెందడం రాజకీయాలకే అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ నారదాను లక్ష్మణరావు అన్నారు.విద్యార్థి దశ నుంచే పోరాటాలతో రాటుదేలినాడని, తుదిశ్వాస విడిచే వరకు పేదప్రజల కోసం పోరాదాడని పేర్కొన్నారు. ఆస్తిని, దేహాన్ని సమాజహితం కోసం దానం చేసిన గొప్ప కమ్యూనిస్టు నేత సురవరం అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సురవరం నైతిక మద్దతు ఇచ్చిన తర్వాతనే మిగిలిన పార్టీలు మద్దతు పలికాయని లక్ష్మణ్ రావు గుర్తు చేశారు. పీడిత వర్గాలను ఏకం చేసి,వర్గ దృక్పథం తో పని చేస్తూ అందరి కోసం పోరాడేది వామపక్షాలేనని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీకి సురవరం సుధాకర్ రెడ్డి ఒక వరం లాంటి వారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు.సుధాకర్ రెడ్డి 83 సంతప్సరాల జీవితంలో కూడా శ్రామిక, పేద,బడుగు వర్గాల హక్కుల కోసం ఆలోచించే వారని,దేశ పౌరుల హక్కుల సాధనకై,పేదల సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలో సిపిఐ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతూ ఉండే వాడని,

తుది శ్వాస విడిచే వరకు పార్టీకి సైద్ధాంతికంగా సలహాలు,సూచనలు ఇస్తూ నిబద్ధతగల కమ్యూనిస్టుగా పనిచేశారన్నారు.ఆయన మార్గదర్శకంలో అనేక మంది పయనిస్తున్నారని,ఆయన ఆశయ సాధన కోసం నేటి సిపిఐ శ్రేణులు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళ్లర్పించినట్లు అవుతుందని కలవేన శంకర్ అన్నారు.సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు.సురవరం సుదాకర్ రెడ్డి సమాజానికి ఎంతో మేలు చేశారని,పార్లమెంట్ సభ్యులుగా పేదలకు ఆయన ఎన్నో సేవలను చేశారని,అటు పార్లమెంట్ సభ్యులుగా,ఇటు కమ్యూనిస్టు పార్టీ అగ్ర నేతగా ఉంది దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరించే వారని అలాంటి గొప్ప నాయకుడైన సురవరం అడుగుజాడల్లో నేటి తరం యువత నడిచినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ఉంటే హక్కులను సాధించుకోవచ్చని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి అన్నారు. దేశ ప్రజలు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న తరుణంలో సురవరం సుధాకర్ రెడ్డి పార్టీకి విశేష కృషి చేశారన్నారు.కమ్యూనిస్టులు గొప్ప మానవతావాదులని కమ్యూనిజం కనుమరుగు కాలేదని, ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎర్రజెండా లు ఎగురుతున్నాయి డిల్లీలోని ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సైద్ధాంతిక వ్యతిరేకి బిజెపిని ఎదుర్కోవాలని, దోపిడీ లేని వ్యవస్థ కోసం, అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడినప్పుడే సురవరం కు నిజమైన నివాళ్ళర్పించినట్లు అవుతుందని వాసుదేవ్ రెడ్డి అన్నారు.పేద ప్రజల,పీడిత వర్గాల గొంతుకగా సురవరం సుధాకర్ రెడ్డి నిలిచారని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపోరాటాలలో పార్లమెంటరీ వ్యవస్థలలో పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నిబద్ధతగల కమ్యూనిస్టు అగ్ర నాయకునిగా జీవించారని పేర్కొన్నారు. ఆయన మరణం సిపిఐ శ్రేణులతో పాటు వామపక్ష, లౌకిక వాదులకు తీరని లోటు అన్నారు. కమ్యూనిస్టుగా ఎదిగిన విధానం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.విద్యుత్ పోరాటం,తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని,కరీంనగర్ తో ఆయనకు ప్రత్యేక అనుబంధముందన్నారు, జిల్లా నిర్మాణానికి అనేక సూచనలు చేశారని గుర్తు చేసుకున్నారు.ఆయన జీవిత చరిత్రను స్మరించుకుంటూ భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరముందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ ఆలపించిన విప్లవ గేయాలు అందరినీ ఆలోచింపజేసాయి.ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి,అందె స్వామి,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి,బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మా రెడ్డి,పిట్టల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,బండ రాజిరెడ్డి, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,గోవిందుల రవి,చొక్కల శ్రీశైలం,పైడిపల్లి రాజు, చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి,న్యాలపట్ల రాజు, కంది రవీందర్ రెడ్డి,బీర్ల పద్మ,కొట్టే అంజలి, బామండ్లపెల్లి యుగేందర్, మచ్చ రమేష్,కాంతాల అంజిరెడ్డి,రామారపు వెంకటేష్, తెరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

**భద్రకాళి దేవాలయ మాఢ వీధులు, కాజీపేట ఆర్ఓబి పనులు త్వరగా పూర్తిచేయాలి**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కలెక్టర్, కమీషనర్, కుడా చైర్మన్, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం, సివిల్ సప్లై గోదాంలు, కాజీపేట ఆర్ఓబి, తదితర అభివృద్ధి అంశాలపై కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ మాఢ వీధుల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. కాజీపేట ఆర్ఓబి పనులు వేగంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు. ఆర్ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, కమిషనర్, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో కుడా ఈఈ భీమ్ రావు, హౌసింగ్, రెవెన్యూ, సర్వే, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఖనిలో గణేష్ ఉత్సవాలలో గంజాయి దందా

**కిలో గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్టు**

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్.. పరిధిలో గొప్పంగా కిలో220 గ్రాముల గంజాయి అక్రమ రవాణా పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు 2. సెల్ ఫోన్ లు స్వాధీనం

నిందితుల వివరాలు:



కోడూరి అభినవ్ వర్ధన్ S/o శ్రీనివాస్, మాదిగ, ఆటో డ్రైవర్, బూడిద గడ్డ కొత్తగూడెం.

చెరుకు శ్రీనివాస్ S/o రాజి రెడ్డి, పెయింటింగ్ వర్క్, శివాజీ నగర్,గోదారిఖ ఈ రోజు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్ వెనుక గల చెట్ల పొదల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు. ఎస్ఐ రమేష్ సిబ్బంది తో కలిసి 1కిలో 220 గ్రాములు గంజాయి పట్టుకొన ఇద్దరినీ విచారించగ వారి పేర్లు శ్రీనివాస్,. అభినవ్ అని తెలిపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతానని తెలపడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపండం జరుగుతుంది అని గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ తెలిపారు.

**వివరాలు..**

అభినవ్ వర్ధన్ కొత్తగూడానికి చెందిన వ్యక్తి ఇతను ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్నాడు. అభి అనే వ్యక్తి కూడ గతంలో రెండు మూడు సార్లు గంజాయి తీసుకొచ్చి హైదరాబాదులో, తనకు తెలిసిన ఇతర ప్రాంతాలలో అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయ్ అక్రమ రవాణా చేసేవాడు. ఇదే క్రమంలో గోదావరిఖని చెందిన శ్రీనివాసు వల్ల అక్క కొత్తగూడెంలో ఉండగా అక్కడికి వెళ్లిన సమయంలో అబినవ్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త స్నేహం గా మారి గంజాయి అక్రమ రవాణాకి ఇద్దరు ఒకటి అయ్యారు. ఇద్దరికీ గంజాయి అలవాటు ఉండటం వల్ల ఇద్దరు కలిసి తాగేవారు. అభినవ్ గోదావరి, అవతల సీలేరు నుండి గుర్తుతెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని రాగా వారి దగ్గర నుండి తక్కువ ధరకి కొని ఎక్కువ ధరకు చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముదావని ఉద్దేశ్యం తో శ్రీనివాస్ మొదటగా 250 గ్రాములు గంజాయి తీసుకువచ్చి ఒక వ్యక్తి తో అమ్మినాడు. అదే క్రమంలో శ్రీనివాస్ కూడా అభితో గోదావరిఖనిలో గంజాయికి మంచి డిమాండ్ ఉందని అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని గంజాయి తీసుకొని వచ్చి గోదావరిఖనిలో అమ్మేవాడు. అభినవ్ గతంలో కూడా వచ్చి అప్పుడప్పుడు శ్రీనివాస్ కు గంజాయి సరఫరా చేసినాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జనం ఉంది కాబట్టి ఈ ప్రాంతంలోని యువతకు గంజాయి అమ్మినట్లయితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉద్దేశంతో శ్రీనివాస్ అభినవ్ కి ఫోన్ చేసి ఒక కిలో గంజాయి కావాలని అట్టి కిలోకి 15000 వేలకు మాట్లాడి 5000 డబ్బులు ఇచ్చి మిగతావి గాంజాయ్ తీసుకు వచ్చినాక ఇస్తాను అని చెప్పగా అభినవ్ భద్రాచలం గోదావరి ఒడ్డు అటవీ ప్రాంతం నుండి ఒక కిలో గంజాయి పట్టుకుని రాగా నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. గంజాయ్ అమ్మే నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ ఐ రమేష్, అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్ శ్రీనివాస్ సదానందం, కానిస్టేబుల్స్ రమేష్ మధుకర్ మధుసూదన్లను ఏసిపి అభినందించారు.



# ఉపాధ్యాయుడిగా, సమాజ సేవే లక్ష్యంగా స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపన

**టీచర్స్ డే సందర్భంగా దనపురి సాగర్ లెక్చరర్గా, సమాజ సేవకుడిగా ప్రస్థానం**

కరీంనగర్,సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని కాపు వాడకు చెందిన దనపురి సాగర్ కాలేజీలో సీనియర్ ఇంగ్లీషు లెక్చరర్ గా గత 23 సంవత్సరాలుగా పని చేస్తూ సమాజ సేవే లక్ష్యంగా,ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని తన మిత్రులతో కలిసి హామ్ (హమారా ఉన్నత్ మార్గ్) స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ ద్వారా ఇంగ్లీష్ మాట్లాడే ప్రావీణ్యత పెంపొందించాడు. వివిధ గవర్నమెంట్ స్కూల్లోచదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఎగ్జామ్స్ ప్యాడ్ అందజేస్తూ వారిలో చైతన్యాన్ని నింపుతున్నారు. అలాగే వివిధ సందర్భాలలో ఎస్సే రైటింగ్ ఎలోక్యూషన్ ,క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తూ వారికి బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ మట్టి గణపతుల పూజించడంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. అంతే కాకుండా కాకతీయ మరియు శాతవాహన యునివర్సిటీ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా స్వంతంగా ఇంగ్లీషు పుస్తకాలు రచించి విద్యార్థులకు పంచిపెడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారు.యువత తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజ సేవ అలవర్చుకోవాలని చెప్పటానికి దనపురి సాగర్ ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.కళాశాల యాజమాన్యం అతనిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా నియమించి మరి ఎంతో సామాజిక సేవ చేయడానికి వీలు కల్పించింది.దీనిని రెండు చేతుల అందిపుచ్చుకున్నటువంటి సాగర్ గత రెండు సంవత్సరాలుగా తన విద్యార్థులచే అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ తన విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగినటువంటి ఎన్ఎస్ఎస్ జాతీయ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి సాగర్ పాల్గొన్నారు.

**సామాజిక సేవ చేయడం బాధ్యతగా గుర్తించాలి**

సమాజంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించాలి.ముఖ్యంగా టీచర్లపై ఈ బాధ్యత ఎక్కువగా ఉంటుంది అని హామ్సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ అన్నారు.పర్యావరణ పరిరక్షణ మొదలు అనేక అంశాలపై నేటి యువత తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాల్లో మార్పు రావాలి యువత సామాజిక బాధ్యతను బాధ్యతగా గుర్తించాలి. సంస్థ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలలో యువతను భాగస్వామ్యం చేయడానికి మేము ఎక్కువగా ప్రాధాన్యతిస్తున్నాం అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 5 సెప్టెంబరు 2025



## లారీ యజమానులు గణనాధుకి ఘనంగా పూజలు

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు కుందూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు లారీ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. లారీ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని గణనాధునికి ప్రత్యేక పూజలు భజన నిర్వహించారు.. ఈరోజు స్థానిక గంగానగర్ లోని రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో గణపతి నవరాత్రులు భాగంగా ఈరోజు గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు అఖండ భజన నిర్వహించి లారీ కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని ఆ గణపతిని ప్రతి ఒక్కరు వేడుకున్నారు అలాగే గణపతి వారికి ఆయువు ఐశ్వర్యాలు కల్పించాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు భజనపరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యం.డి. ఖాజా మొహినొద్దీన్ (అమ్ము భాయ్) తంగెళ్ల పాండు రంగారావు (గౌరవ సలహాదారులు) గండ్ర రఘుపతి రావు కర్రి తరుణ్ కుమార్ యం.డి. అర్షద్ వైద్య శ్రీనివాస్ యం.డి. సలీం పాష యన్న రాంరెడ్డి గుడికందుల లచ్చయ్య (సీతయ్య) యం.డి. రాజ్ మహ్మద్ వైద్య శ్రీనివాస్ సయ్యద్ కరీం గండ్ర ఆనంద రావు మాదారపు హరీష్ రావు పొన్నం శ్యామ్ సుందర్ గౌడ్ చల్లా రాజిరెడ్డి బొద్దుల శ్రీనివాస్ యం.డి. కరీం యం.డి. మోహిత్ ఖాన్ (వాజిద్) మేడి శ్రీనివాస్ చెల్పూరి సతీష్ మేకల రవి యాదవ్ సామంతుల రాజు ఈసం పల్లి రవీందర్ మొగిలి అన్నఅధిక సంఖ్యలో సంఘ నాయకులు పాల్గొన్నారు.



## వినాయకుడి వద్ద సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 4, (వాయిస్ టుడే) : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అవయవ దానం చేద్దాం - జీవన ప్ర'దాత'లమవుదాం

జమ్మికుంట సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే): సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం, ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శరత్ మరియు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు. ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబడుతుందని, మరణం తర్వాత కూడా జీవించగలిగేటటువంటి ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని కొనియాడారు. ఈ సందర్భంగా, ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలియజేశారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో బాగంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం - లుక దేవేందర్ రెడ్డి



జమ్మికుంట సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం లోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు వినాయక నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ రామ సాయి వృద్ధాశ్రమం, ఇల్లంతకుంట లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ సాయి వృద్ధాశ్రమం మేనేజర్ ఆది రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సదవకాశాన్ని కల్పించినందుకు ఆదిత్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎలుక దేవేందర్ రెడ్డి, డాక్టర్ ఆకుల శ్రీనివాస్, అయ్యప్ప గుడి కమిటీ సభ్యులు అడువాల శ్రీధర్ మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. వృద్ధులు వికలాంగులు మరియు పేద ప్రజల కొరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తెలియజేశారు.

# త్వరగా గణేశ విగ్రహాలను నిమజ్జనానికి తరలించండి

**దేశభక్తి ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు**

**తప్పుడు సమాచారం నమ్మొద్దని కోరుతున్నా**

**ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేసి స్పూర్తిదాయక సందేశమిద్దాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్, సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.అందుల భాగంగా రేపు ఉదయం నుండే గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్పూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కరీంనగర్ లో రేపు గణేశ్ నిమజ్జన ఉత్సవాల నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు చెరువును సందర్శించారు.మాజీ మేయర్ సునీల్ రావు,రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా,ఇతర దేశాల్లోనూ హిందువులంతా శక్తివంతమైన పండుగ భావించే గణేశ్ ఉత్సవాలను ఘనంగా,భక్తియుత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. చిన్న పిల్లలు కూడా వాళ్ల బస్తీల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.చాలా మంది దీక్షలు తీసుకుంటున్నారు. స్వామి వారికి పూజ చేస్తూ పది మందిని పూజల్లో పాల్గొనేలా చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకం అందరిలో ఉంది.ఆనాడు బ్రిటీష్ వాళ్లను పారద్రోలేందుకు హిందువులను ఐక్యంగా ఉంచేందుకు బాలగంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కొందరు పండుగల పట్ల సమాజంలో తప్పుడు ఆలోచనలు కలిగించడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి దేశభక్తితో ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు.కరీంనగర్ లో గత పదేళ్ళుగా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జోత్సవం జరుపుకుంటున్నాం.ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవంలో పాల్గొనాలి. పోలీసులు,అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోలిస్తే క్రేన్లు, స్విమ్మర్ల సంఖ్యను పెంచారు. పోయిన సారి జరిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంచినీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గణేశ్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డ లేకుండా తొలగిస్తున్నారు. పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు.ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని కోరుతున్నా. రేపు త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలి.భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

జమ్మికుంట సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే): గురువారం రోజు జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు వద్ద శుక్రవారం రోజు జరగబోయే వినాయక నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంటలో నిమజ్జనం కోసం ఘాట్లను ఏర్పాటు చేశామని, వందకు పైగా వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం వస్తాయని అన్నారు. చెరువు దగ్గర భారీ గేట్లు, లైటింగ్, మెడికల్ క్యాంప్, పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట హుజురాబాద్ ఇంచార్జ్ ఏ సి పి శ్రీనివాస్ జీ, జమ్మికుంట పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అయాజ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



కరీంనగర్,సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): జిల్లా కేంద్ర కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదా%శీ%ను అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం,వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నా%శీ%పల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల సిబ్బంది పాల్గోన్నారు.

## దేశరాజుపల్లి జడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



రామడుగు,సెప్టెంబర్ 04(వాయిస్ టుడే): రామడుగు మండలం దేశరాజుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు.అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు.ఈ సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించారు. పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు.విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్,షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వరి,ఎంపీడీవో రాజేశ్వరి ఉన్నారు.

## పేద, మధ్యతరగతి వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీలో సంస్కరణలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



కరీంనగర్, సెప్టెంబర్ 04 (వాయిస్ టుడే):పేద,మధ్యతరగతి, ఎంఎస్ఎంఇ లు, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీ లో కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు చేపట్టిందని, జిఎస్టిలో పెను మార్పుల తో పేద మధ్యతరగతి వారిపై తగ్గి వారి జీవన ప్రమాణాలు మెరుగవ్వనున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.భారత 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జీఎస్టీ పై కీలక ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.జీఎస్టీ శ్లబుల మార్పు లతో సరుకుల ధరలు మరింత తగ్గి సామాన్యుడిపై భారం తగ్గి పోతుందన్నారు.ప్రధానంగా ఇప్పటివరకు ఉన్న12, 28 శాతం స్లాబులలో ఉన్న వస్తువులను మిగిలిన స్లాబులలో కలపడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుతం12 శాతం స్లాబులలో ఉన్న 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మారాయని, 28 శాతం స్లాబులలో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబులోకి మారాయన్నారు.జీఎస్టీ చట్టం ప్రకారం పాన్ మసాలా, పొగాకు ,ఆన్లైన్ గేమింగ్ లాంటి వస్తువులకు 40 శాతం పన్ను విధించారని తెలిపారు.ముఖ్యంగా ప్రజానీకానికి అవసరమయ్యే పలు నిత్యావసర వస్తువులు " 0 " శాతం జీఎస్టీలో కొనసాగానున్నాయని, ఆరోగ్యం, విద్య , ఆరోగ్య సంరక్షణ సేవలు ఔషధలు ఇకపై చౌకగా లభించనున్నాయని తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది : బ్రహ్మకుమారి కల్పన అక్కయ్య

**- బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

**- పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**



హుజురాబాద్ సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే) : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని బ్రహ్మకుమారి కల్పనా అక్కయ్య అన్నారు. గురువారం హుజరాబాద్ పట్టణంలోని బ్రహ్మకుమారి సెంటర్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిలు కల్పన, శ్రీవాణి మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే స్థానం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బ్రాహ్మ తో పోల్చారని, గురువు విద్యార్థుల్లో చెడు ఆలోచనలను తొలగించి వారిని సన్మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలన్నారు. బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో విలువలను పెంపొందిస్తూ ఆలోచన విధానాల్లో మార్పు వచ్చే విధంగా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం కోసం బ్రహ్మకుమారిస్ సంస్థ ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు.

**సమాజంలో ఉపాధ్యాయులు ఒక మార్పు తీసుకురావాలి..**

ఉపాధ్యాయులు సమాజంలో ఒక మార్పు తీసుకువచ్చి నూతన సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో నైతిక చర్యలు చూస్తున్నామని, వాటిని అరికట్టేందుకు పాఠశాల నుండే బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో మెడిటేషన్ కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక భావన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కృషిలో ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.

**విద్యార్థులకు ఆధ్యాత్మిక అంశాలు బోధించాలి..**

ఉపాధ్యాయులు విద్యార్థులుకు పాఠ్యాంశాలతో పాటు కొంత ఆధ్యాత్మిక అంశాలను బోధించాలని కోరారు. సబ్జెక్టు లే కాదు జివితా పాఠాలు కూడా బోధించాలన్నారు. టీచర్ ఒక నిచ్చన లాంటి వారని, విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తారన్నారు. ఉపాధ్యాయులందరూ చిరునవ్వుతో విద్యార్థులకు ఒక హ్యూమన్ టచ్.. హ్యూమన్ కేర్ అనేది ఇస్తే దాంతో పిల్లలు చాలా మోటివేట్ అవుతారన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంతో బోధిస్తూ వారిని అభినందిస్తే ఎంతో ఆనందంగా ఉంటారన్నారు. ఈ పద్ధతి ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గంలో ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సెంటర్ ఇంచార్జ్ శ్రీ వాణి అక్కయ్య, ఈశ్వరయ్య, రాజయ్య, జ్యోతి రాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.